11

# సిలువనుండి వాఙ్మూలాలు

## మత్తయి 27; మార్కు 15;

## లూకా 23; యోహాను 19

*"యేసు, 'తండ్రీ వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని' చెప్పెను" (లూకా 23:34ఎ).*

సిలువ దేవుని బయలుపరచినంతగా ఇంకేది బయలుపరచదు, మరియు సిలువ వేయటం మానవుని ప్రదర్శించినంతగా మరేది ప్రదర్శించదు. సిలువ విసుగు పుట్టించునది మరియు అస్వాభావికమైనది; దేవుడు మాత్రమే సిలువ మీద ఒక మరణమును మహిమపరచగలడు. సిలువ వేయుట గందరగోళముతో కూడినది, దూషించునది, వేదనకరమైనది, బాధకరమైనది, హానికరమైనది.

లోతైన తత్వము సిలువ మీద ఉండునని మనము ఊహించకూడదు, అయినప్పటికి, చరిత్రయంతటిలో గొప్ప వాఙ్మూలాలు సిలువనుండి వచ్చాయి. యేసు సిలువ మీదనుండి ఏడు మాటలను పలికినాడు. మొదటి మూడు ఇతరులపై దృష్టించబడినవి; చివరి నాలుగు ఆయనను గూర్చినవి.

*క్షమాపణ.* "తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుము' ' అని యేసు మొదట చెప్పాడు (లూకా 23:34). ఇది ఒక ప్రార్థన, ఒక ప్రకటన కాదు. యేసు యొక్క మొదటి మరియు చివరి మాటలు తన తండ్రికి చేసిన ప్రార్థనలు.

యేసు ఆయనను శిక్షించుచున్నవారి మీద దయను కోరాడు. ఎలాగైనా, దేవుని యొక్క క్షమాపణ పొందుటకు, యేసును సిలువ వేసినవారు సమాధానపడుటకు నడిపించు బైబిలు నిర్దేశించిన మారుమనస్సునకు సమర్పించుకోవాలి.

యేసు తనను సిలువ చీలలు కొట్టినవారి వైపు క్రిందకు చూచి మరియు "దేవునియొక్క క్షమాపణను మీరు తెలుసుకోవాలని నేను కోరుకొంటున్నాను" అని చెప్పాడు. సిలువపైన ప్రార్థన తరచు జరుగేది కాదు. మరణ శిక్షవిదించువారిని గూర్చి ప్రార్థించడము ఆలోచన చేయలేనటువంటిది. ఎలాగైనను, అదే యేసు చేసినది. చనిపోవుచున్నప్పుడు, దేవుని యొక్క కుమారుణ్ణి చంపే నేరము చేయుచున్నవారి క్షమాపణకొరకు యేసు ప్రార్థించాడు. యేసు ఈ విషయమును ఆయన మొదటి శ్రమ ఘడియలలో మరల మరల తిరిగి చెప్పాడని, కొంతమంది పండితులు అనుకొందురు. ప్రపంచము ఇప్పటివరకు ఎరుగనటువంటి క్షమాపణ ప్రదర్శనశాల సిలువ.

*రక్షణ.* యేసు ఆయన ప్రక్కనున్న దొంగతో చెప్పాడు, "... నేడు నీవు నాతోకూడ

పరదైసులో ఉందువు" (లూకా 23:43). మొదటి మాట సాధారణ జనసమూహమునకు, మరియు రెండవ మాట ప్రత్యేకమైన ఒక దొంగకొరకు. పాపమునకు పశ్చాత్తాపపడుచున్న ఆ దొంగ చనిపోయిన తర్వాత తనతో ఉండునని యేసు వాగ్దానం చేసాడు!

ఈ దొంగ మనకంటే ఎక్కువగా తప్పిపోయినవాడా? పాపముతో తడిచియున్న పాపులను రక్షించుటకు నెత్తురు మరకలుగల రక్షకుడు కావలసివచ్చెను! పాపమును క్షమించుటకు యేసుకు అధికారమున్నది (మత్తయి 9:6; మార్కు 2:10; లూకా 5:24).

యేసు నేరస్థులలో ఒకనిగా ఎంచబడునని యెషయా ప్రవక్త చెప్పాడు (యెషయా 53:12). ఆయన ఇద్దరు దొంగల మధ్యలో సిలువ వేయబడ్డాడు.

*బాధ్యత.* "అమ్మా, యిదిగో నీ కుమారుడు!" అని యేసు చెప్పాడు (చూడు యోహాను 19:26, 27). ఆ "స్త్రీ" యేసు యొక్క తల్లియైన మరియ. యోహాను ఆ "కుమారుడు."

యేసు ఆయన తల్లిని చూచాడు. తన సొంత బాధను మరచిపోయి తన తల్లిని గూర్చి జాగ్రత్త తీసుకొని, ఇలా చెప్పాడు, "యోహాను, ఆమెను గూర్చి జాగ్రత్త తీసుకో.' ' ఇది శాశ్వతము కాదు. అది ఆ రోజుకు అవసరమైయుంది.

*కరుణ.* "నా దేవా, నా దేవా, నన్నెందుకు చేయివిడిచితివి?" (మత్తయి 27:46; మార్కు 15:34). ఇది కీర్తనలు 22:1నుండి పేర్కొన్నది. ఈ సందర్భమునుండి, యేసు యొక్క మాటలు తనమీద మరియు తండ్రిమీద దృష్టియుంచబడినవి.

నిత్యత్వమంతటిలో ఈ సందర్భములోని ఒక్క సమయమందు మాత్రమే దేవుడు మరియు యేసు వేరుపరచబడినారు. "మరణమగు నంతగా" యేసు తోటలో విచారము కలిగియుండుట ఆశ్చర్యము లేదు (మత్తయి 26:38).

దేవుడు యేసును విడిచిపెట్టలేదు; పాపమును ఆయన వదిలివేసినాడు! ఆయనను విడిచిన పాపులను దేవుడు విడిచిపెట్టడు. సిలువమీద నుండి యేసు దేవునిని రెండు సార్లు పిలిచాడు. ఇక్కడ, దేవుడు దేవుడైయుండునని ఆయన కనుగొన్నాడు. మనలను శాశ్వతముగా అంగీకరించుటకు, ఆయన తన కుమారుని తాత్కాలికముగా తిరస్కరించాడు. అది సిలువ యొక్క రహస్యములోని భాగము.

సహజంగానే, మానవుడు అసలు విషయమును తెలుసుకోలేదు. యేసు ఏలీయాను పిలుస్తున్నాడని ప్రజలు అనుకొన్నారు! యేసు చీలలు గురించిగాని లేదా మరణము గూర్చి గాని భయపడలేదు, కాని పాపం కలిగించిన ఒంటరితనముతో ఆయన వణికినాడు. అది ఆయనకు ఎంత భయంకరముగా ఉండినది! దేవునికి పాపమంతా ఏమైయుందో యేసు అదే అయ్యాడు, మరియు ఈ శ్రమలద్వారా భయంకరమైన వేదనను *ఒంటరిగా* అనుభవించవలసి వచ్చింది! అతను తనను రక్షించుకొనుటకు ప్రయత్నించలేదు. ఇది యితరులకు బదులుగా పొందే ఆయన మరణం యొక్క లోతై ఉంది. ఆయన మనలను రక్షించుటకొరకే అయితే, ఆయన తనను రక్షించుకోలేదు. ఆయన రెండింటిని చేయలేదు.

*దాహము.* ఆరు దీర్ఘమైన గంటల తర్వాత, "నేను దాహము గొనియున్నాను'

' అని చెప్పాడు (యోహాను 19:28; KJV). ఆయన మాటలు మరొక లేఖనమును నెరవేర్చినవి (కీర్తనలు 69:21).

సిలువ మీద ఆయన పలికిన అన్నిమాటలను అన్ని సువార్తలలో లిఖించబడి యుండ లేదు. ప్రాథమికంగా, ఒక రచయిత బయలుపరచని దానిని మరొక రచయిత బయలుపరిచాడు.

సిలువమీద ఉన్నపుడు యేసు పూర్తి స్పృహలో ఉన్నాడు మరియు మనసు స్పష్టముగా ఉన్నది. ఆయన స్పృహను బలహీనపరచే పానీయములను మొదట తిరస్కరించాడు. ఇక్కడ, ఆయన స్పృహను నిలుపుకొనుట త్రాగుటకు అడిగాడు. సిలువ పై ఆయన తన మనశ్శాంతిని, మరియు చురుకుతనమును భద్రపరచుకొన్నాడు.

సిలువ పై ఆయన అనుభవించిన అనేక వేదనలు, మరియు అసౌకర్యాలలో దాహమును మాత్రమే ఆయన ప్రస్తావించాడు. సిలువ మీదనుండి యేసు పలికిన ఈ రెండు మాటలలో శరీర అవసరత మాత్రమే చేర్చబడియుంది. అది మాత్రమే ఆయన వెక్తిగతంగా కోరుకున్న దయ. ఆయన చేసిన చిన్న వాజ్మూలం శక్తివంతమైన ఆలోచనలతో కూడినది. ఆయన తన పనిని నెరవేర్చాడని ఎరిగియున్నప్పుడు మాత్రమే యేసు నీళ్ళను యిమ్మని అడిగాడు (యోహాను 19:28).

*విజయము.* "ఇది సమాప్తమైనది!" అని ఆయన చెప్పాడు (యోహాను 19:30). అది గ్రీకులో ఒకే పదం – టెటిలిస్టాయి (*tetelestai*). ఎప్పటికి చెప్పబడని గొప్పదైన ఏకైక పదము. మనము దానిని వినునప్పుడు, మనం ఎంత తక్కువగా ఎరిగియున్నామో గ్రహించగలం. విమోచనా[1] సంకల్పమంతటిని యేసు మాత్రమే ఒక్క మాటలో సంగ్రహించి చెప్పగలరు!

మన రక్షణ అంటే ఏమిటో మనము అవగాహన చేసుకొనుటకు అది నిత్యత్వ మంతటిని తీసుకొనును! దేవుడు ఏమి చేయాలనుకొన్నాడు దానినంతటిని చేసిన వ్యక్తి యేసు మాత్రమే. "టెటిలిస్టాయి!" (*Tetelestai)* అని ఆయన చెప్పాడు, యేసు దేవునియొక్క చిత్తమును నెరవేర్చుటకు వచ్చాడు. ఆయన దానిని చేసాడు! మానవుడు, పాపములో నశించిపోయాడు, ఇప్పుడు ఒక రక్షకుణ్ణి కలిగియున్నాడు. *హల్లెలూయా!*

విశ్వాసము. "తండ్రి, నా ఆత్మను నీ చేతికి అప్పగిస్తున్నాను" (లూకా 23:46) అని చెప్పాడు. ఆయన సందేహంతో చనిపోలేదు. ఆయన ఆనందభరితమైన విశ్వాసంతో మరణించాడు.

యేసు తాను ఎప్పుడు చనిపోవలెనో మరియు ఎప్పుడు పునరుత్థానుడు కావలెనో తానే ఎన్నుకొన్నాడు. "ఎవడును నా ప్రాణమును తీసుకొనడు; నా అంతట నేనే దాని పెట్టుచున్నాను; దాని పెట్టుటకు నాకు అధికారము కలదు, దాని తిరిగి తీసికొనుటకు నాకు అధికారము కలదు" అని (యోహాను 10:18) ఆయన చెప్పాడు. యేసు పిలాతుతో దేవుని చేత మాత్రమే అతని అధికారము ఇవ్వబడినదని చెప్పాడు (యోహాను 19:10, 11). యేసు యొక్క ఆత్మ ఆయన యొద్దనుండి తీసుకొనబడలేదు; ఆయనే తండ్రికి సమర్పించుకొన్నాడు.

యేసు ఎలా జీవించాడో ఆలోచించుము! యేసు ఎలాచనిపోయాడో ఆలోచించుము?

ఆయన చివరి మాట కూడ ఒక లేఖనమును (కీర్తన 31:5) నెరవేర్చినవి. యేసు, వాక్యము (యోహాను 1:1), "గౌరవించబడిన వాక్యం" మనము కూడా దాని వైపు అలాంటి వైఖరిని కలిగియుండవలెను!

విజయముతో ఆయన మాట్లాడినాడు!

*సిలువే ...*
*తప్ప మరొక మార్గం లేదు!*

---

సూచన

[1]మానవులను తన పాపములనుండి రక్షించు దేవుని ప్రణాళిక (చూడు హెబ్రీయులకు 2:9).